# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 01 జూన్ , 2024 | పేజీలు : 03


## విత్తన విక్రయ దుకాణాలను తనిఖీ చేసిన కలెక్టర్ ప్రావీణ్య



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** జిల్లాలో రైతులకు అవసరమైన మేర విత్తనాలు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య తెలిపారు. శుక్రవారం కలెక్టర్ వరంగల్ నగరంలోని దేవి సీడ్స్, గణపతి, పున్నమి, సీతారామ తదితర విత్తన విక్రయ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఫర్టిలైజర్ దుకాణాలలో కొనుగోలు అమ్మకాలకు సంబంధించిన రిజిస్టర్ను, విత్తనాల ప్యాకెట్లను, నిల్వస్టాక్ను పరిశీలించారు. స్టాక్ వివరాలు పెట్టాలని సూచించారు. నకిలీ విత్తనాలు అమ్మకూడదని మార్కెట్లో అధిక డిమాండ్ ఉన్న విత్తనాలను బ్లాక్ చేసి అధిక ధరలకు విక్రయించబద్దని సూచించారు. నాణ్యమైన విత్తనాలను అమ్మాలని, గత సంవత్సరం గడువు తీరిన, అలాగే సీల్ లేనివి, ప్రభుత్వ అనుమతులు లేని విత్తనాలను అమ్మకూడదని ఫర్టిలైజర్ దుకాణ యజమానులకు సూచించారు. కొనుగోలు చేసిన విత్తనాలకు రైతులకు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని, కొనుగోలు, అమ్మకాలపై స్టాక్ రిజిస్టర్ నిర్వహించాలని తెలిపారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాల రశీదును భద్రపరచాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# అందుబాటులో గ్రూప్- 1 పరీక్ష హాల్ టికెట్స్

- * వెబ్సైట్లో ప్రాక్టీస్ కోసం నమూనా ఓఎంఆర్ షీట్లు
- * ఈనెల 9న అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి
- * సెల్ఫోన్, ఎలక్ట్రానిక్ వస్తువులు, నగలు, బూట్లకు అనుమతిలేదు
- * ఉదయం 10 గంటల తరువాత ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతి నిరాకరణ
- * మాల్ ప్రాక్టీస్కు పాల్పడితే కఠిన చర్యలు

వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

**ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి :** ఈనెల 9న నిర్వహించనున్న గ్రూపు. 1 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు నేటి నుంచి టీజీపీఎస్సీ వెబ్సైట్ నుంచి హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవచ్చని వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. కమిషన్ వెబ్సైట్ https://www.tspsc.govinలో హాల్ టికెట్లు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఓఎంఆర్ మోడ్లో ప్రిలిమినరీ టెస్ట్(ఆబ్జెక్టివ్ టైప్) ఈనెల 9న ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు నిర్వహించబడుతుందన్నారు. అభ్యర్థులు ఉదయం 9 గంటల నుంచి పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారని, ఉదయం 10 గంటలకు పరీక్షా కేంద్రం గేట్ మూసివేయబడుతుందన్నారు. ఉదయం 10 గంటల తరువాత అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించరని తెలిపారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రం నిర్ధారించుకోడానికి అలాగే చివరి నిమిషంలో ఎలాంటి పొరపాట్లకు, గందరగోలానికి గురికాకుండా సకాలంలో చేరుకోడానికి పరీక్షకు ఒక రోజు ముందు పరీక్షా కేంద్రాన్ని పరిశీలించుకోవాలన్నారు. పరీక్ష కోసం అభ్యర్థులకు ముందుగా ముద్రించిన వివరాలతో కూడిన వ్యక్తిగతీకరించిన ఓఎంఆర్ జవాబు పత్రం అభ్యర్థులకు అందించబడుతుందన్నారు. అభ్యర్థులు పరీక్ష ప్రారంభానికి ముందు ఓఎంఆర్ జవాబు పత్రం, ప్రశ్నా పత్రం బుక్లెట్పై ముద్రించిన సూచనలను పరిశీలించుకోవాలన్నారు. అందువల్ల అభ్యర్థుల సౌలభ్యం కోసం చివరి నిమిషంలో గందరగోళాన్ని నివారించడానికి బబ్లింగ్ మొదలైన వాటి కోసం సూచనలు, విధానాన్ని అర్థం చేసుకోడానికి నమూనా ఓఎంఆర్ షీట్ కమిషన్ వెబ్సైట్లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అభ్యర్థులు మోడల్ ఓఎంఆర్ జవాబు పత్రాన్ని డౌన్లోడ్ చేసుకుని ఓఎంఆర్ జవాబు పత్రంలో ఎలాంటి పొరపాట్లుకు తావు లేకుండా నింపడానికి, ప్రశ్నా పేపర్ బుక్లెట్ నంబరుకు సంబంధించిన తగిన సర్కిళ్లను డార్క్(బబ్లింగ్) చేయడానికి ప్రాక్టీస్ చేయాలన్నారు. అభ్యర్థులు పరీక్షా సమయం పూర్తయ్యే వరకు పరీక్షా హాలు నుంచి బయటకు వెళ్లడానికి అవకాశం లేదని, పరీక్షా హాల్ నుంచి బయటకు వచ్చే ముందు అభ్యర్థి జవాబు పత్రాన్ని ఇన్విజిలేటర్కు అందచేయాలన్నారు. హాల్ టికెట్పై ముద్రించిన సూచనలను అభ్యర్థులకు అందుబాటులో ఉంచారని, అభ్యర్థులు ప్రిలిమినరి పరీక్షకు హాజరవుతున్నపుడు సూచనలను జాగ్రత్తగా పరిశీలించి వాటిని తూచా తప్పక అనుసరించాలని సూచించారు. అభ్యర్థులు చేసిన తప్పులకు లేదా ఓఎంఆర్ జవాబు పత్రం, హాల్ టికెట్, ప్రశ్నాపత్రం బుక్లెట్పై ముద్రించిన సూచనలను ఉల్లంగించినందుకు కమిషన్ బాధ్యత వహించదని ఆయన పేర్కొన్నారు. ఉదయం 9.30 గంటలకు పరీక్షా కేంద్రంలో ఇన్విజిలేటర్స్ అభ్యర్థుల అయోమెట్రిక్ హాజరు తీసుకోవడం ప్రారంభమవుతుందన్నారు. ఇన్విజిలేటర్ ద్వారా తన బయోమెట్రిక్ హాజరు తీసుకునే వరకు అభ్యర్థులెవరూ పరీక్షా హాల్ నుంచి బయటకు వెళ్లకూడదన్నారు. ఎవరైనా అభ్యర్థి న బయోమెట్రిక్ హాజరు ఇవ్వకపోతే అతని, ఆమె ఓఎంఆర్ జవాబు పత్రం మూల్యాంకనం చేయబడదని స్పష్టం చేశారు.



పరీక్షా కేంద్రంలోకి అభ్యర్థులు కాలిక్యులేటర్లు, పేజర్లు, సెల్ఫోన్లు, ట్యాబ్లు, పెన్ డ్రైవ్లు, బ్లూటూత్ పరికరాలు, వాచ్లు, మేథమెటికల్ టేథమెటికల్, లాగ్ బుక్లు, లాగ్, వాలెట్, హ్యాండ్ బ్యాగ్లు, జోలాలు, పౌడ్లు, రైటింగ్ ప్యాడ్స్, నోట్స్ ఛార్జ్లు, లూజ్ షీట్లు వంటివి అనుమతించరన్నారు. ఆభరణాలు, ఇతర గాడ్జెట్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు, రికార్డింగ్ సాధనలు ధరించి రావడం నిషేదమన్నారు. ఎవరైనా సీక్రెట్గా ధరించి వస్తే అతని పరీక్ష చెల్లుబాటు కాకుండా పోతుందన్నారు. అభ్యర్థులు బూట్లు ధరించకుండా చెప్పులు మాత్రమే ధరించాలన్నారు. అభ్యర్థులు తమ వేళ్లపై బయోమెట్రిక్ హాజరు నమోదుకు ఆటంకం కలిగించే మెహందీ, తాత్కాలిక టాటూలు లేదా ఏదైనా అబ్రటక్టివ్ మెటీరియల్ కలిగి ఉండకూడదన్నారు. అభ్యర్థులు విలువైన వస్తువులను భద్రపర్చడానికి కమిషన్ ఎలాంటి క్లాక్ రూమ్, స్టోరేజీ పాయింట్ సౌకర్యాన్ని కల్పించదని అభ్యర్థులు గమనించాలన్నారు. అభ్యర్థుల సౌలభ్యం కోసం సమయాన్ని అంచనా వేయడానికి ప్రతీ అరగంట పూర్తయిన తరువాత హెచ్చరిక గంట కొట్టడం జరుగుతుందని, అభ్యర్థులు ఇన్విజిలేటర్ నుంచి సమయాన్ని తెలుసుకోవచ్చన్నారు. అభ్యర్థులు వారి సొంత ఆసక్తితో సూచనలను అర్థం చేసుకోవాలని, ఏవిధమైన మాల్ ప్రాక్టీస్కు పాల్పడినా వారి పరీక్ష రద్దు చేయబడుతుందని కలెక్టర్ తెలిపారు.

## కుటుంబ సభ్యులుగా కలిసిమెలిసి పనిచేయాలి

ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదు

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదని జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా అన్నారు. శుక్రవారం ఐడిఓసి సమావేశపు హాలులో వైద్య ఆరోగ్య శాఖలో జిల్లా ప్రజారోగ్య నర్సింగ్ అధికారి వెంకటమ్మ పదవీ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ, సీనియర్, జూనియర్ అనే వ్యత్యాసం లేకుండా కుటుంబ సభ్యులుగా అందరు కల్సి మెలిసి విధులు నిర్వహిస్తున్నారని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. వృత్తిగా కాకుండా సేవా భావంతో వెంకటమ్మ ప్రజలకు ఎనలేని సేవలు అందించారని అన్నారు. 38 సంవత్సరాలు వైద్య శాఖలో సుదీర్ఘ కాలం పాటు సేవలు అందించారని ఆమె సేవలు ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. సమయం లేని శాఖ ఆరోగ్య శాఖ అని, ఏ సమయంలోనైనా ప్రజలకు ఆరోగ్య సమస్య వస్తే తక్షణమే హాజరు కావాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ప్రాణాపాయస్థితిలో ఉన్న వాళ్ళకి ఆపన్నహస్తం వైద్య ఆరోగ్యశాఖని ఆయన పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం తరపున అభినందించారు. ఆమెకు రావాల్సిన అన్ని బెనిఫిట్స్ సకాలంలో అందించే విదంగా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మధుసూదన్, గెజిటెడ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శామ్యూల్, వైస్ ప్రెసిడెంట్ అవినాష్, ప్రచార కార్యదర్శి శ్రీనివాస్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పక్కా ప్రణాళికతో విత్తనాల పంపిణీ

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**ప్రజాపక్షం/టేక్మాల్ :** పక్కా ప్రణాళికతో ఖరీఫ్ లో సాగుకు సంబంధించి విత్తనాలు, ఎరువులు, జిల్లాలో అందుబాటులో ఉండేలా అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం ధ్రువారం మండలం కేంద్రంలో 69.60 క్వింటాళ్ల జిలుగ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచనల ప్రకారం ఈసారి గత సంవత్సరం కంటే పది రోజుల ముందుగానే నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలో ప్రవేశించనున్నాయని అందువల్ల గతం కంటే పది రోజుల ముందుగానే వర్షాలు వచ్చే అవకాశం ఉందని అన్నారు. రైతులు సాగుకు సమాయత్తం అవుతున్న దృష్యా విత్తనాలు కొరత లేదని సమృద్ధిగా ఉన్నాయన్నారు. ఖరీఫ్ సీజన్ సాగులో జిల్లాలో వరి 3,73,509 ఎకరాలలో పంటలు సాగు అవుతాయిని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని తెలిపారు. దీనిలో ముఖ్యంగా వరిపంట 327113, ప్రత్తి 40619 ఎకరాలు, మొక్కజొన్న 2820 ఎకరాలు, కంది 1125 ఎకరాలు మరియు ఇతర పంటలు 1832 ఎకరాలు సాగుకు ప్రణాళికలు వేయడం జరిగిందని అన్నారు. ఈ మేరకు ప్రస్తుతం 32088 ప్యాకెట్ల పత్తి విత్తనాలు డీలర్ల దుకాణాలలో అందుబాటులో ఉన్నావని తెలిపారు. ప్రతీ డీలర్ ప్రభుత్వ నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు. ప్రతి డీలర్ లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాలని, తమ దుకాణంలోని స్టాక్ వివరాలు బోర్డు పై ప్రదర్శించాలని, వాటి వివరాలు ఆన్లైన్ లో ఎంట్రీ చేయాలని సూచించారు. గడువు ముగిసిన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు అమ్మవద్దని పేర్కొన్నారు. ప్రతి అమ్మకానికి సంబంధించి రసీదు రైతులకు అందజేయాలని కలెక్టర్ తెలిపారు. రైతులు కూడా తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. నకిలీ విత్తనాలు ఎక్కడైనా విక్రయిస్తున్నట్టు సమాచారం ఉంటే సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు. పోలీసులు, వ్యవసాయ అధికారులు, దుకాణాల డీలర్లు కలిసి వీటిని అరికట్టాలని సూచించారు. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పచ్చిరొట్ట విత్తనాలు నాటుటకు జూన్ రెండవవారం వరకు సమయం ఉన్నదని రైతులు గుర్తించాలన్నారు. పచ్చిరొట్ట పంటలు మెదక్ జిల్లాలో 6400 క్వింటాల్ అవసరం అవుతాయని ప్రణాళిక వేసుకోవడం జరిగిందని. దీనికి గాను ఇప్పటి వరకు 4787 క్వింటాళ్లు పచ్చి రొట్ట విత్తనాలు రైతులకు అందించడం జరిగిందన్నారు. మిగిలిన 1613 క్వింటాళ్ల విత్తనం కూడా వారం రోజులలో రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కావున రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అందరికీ సరిపడా విత్తనాలను అంద చేయుటకు చర్యలు చేపట్టామని తెలిపారు. రైతులు ఎవరు అధైర్య పడవద్దని పచ్చిరొట్ట పంటలు వేసుకోవడానికి ఇంకా సమయం మిగిలి ఉందని భూమిలో సరైన తేమ ఉన్నప్పుడు మాత్రమే విత్తుకోవాలని రైతులకు సూచించారు. పచ్చి రొట్ట విత్తనాలు తీసుకున్న రైతుల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించడం జరిగింది. వచ్చే పచ్చిరొట్ట విత్తనాల పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రైతులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సందాలకులు రాంప్రసాద్ మరియు మండల వ్యవసాయ అధికారి స్వప్న, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు పాల్గొన్నారు.

# కాకతీయ తోరణాన్ని తొలగిస్తే ఉద్యమిస్తాం

ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి : తెలంగాణ ముద్రలో కాకతీయ తోరణాన్ని తొలగిస్తే ఉద్యమిస్తామని బిఆర్ఎస్ నాయకులు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బాగ్యలక్ష్మి, మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, జిల్లా నాయకులు గద్దల నర్సింగరావు, ఇర్రి రమణారెడ్డి హెచ్చరించారు. శుక్రవారం స్థానిక ఎంఎల్ఏ పల్లా రాజేశ్వర్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజా సమస్యలు, హామీల అమలుపై దృష్టి పెట్టకుండా లోగులు, తెలంగాణ గీతం మార్చాడంపై దృష్టి పెట్టడం సరియైంది కాదన్నారు. తెలంగాణలో కాకతీయ కలాతోరణం, చార్మినార్‌కు ఒక ప్రత్యేకత ఉందన్నారు. కాకతీయులు గొలుసుకట్టు చెరువులు నిర్మాణం చేసి వ్యవసాయాన్ని అభివృద్ధి చేశారన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా గొలుసుకట్టు చెరువుల్ని అభివృద్ధి చేసి ప్రతి ఎకరాకు నీరందించారన్నారు. అదే విధంగా చార్మినార్‌కు ఒక ప్రత్యేకత ఉందని, నిజాం పాలనలో జరిగినప్పటికీ ప్రజల కష్టః సుఖాలను గుర్తించి నిర్మాణం చేశారన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా అనేక ఆలోచనలు చేసిన తరువాతను తెలంగాణ రాజముద్రను తయారు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ గీతంతో పాటు రాజముద్ర మార్పులో వివాదాలు చూపకుండా సమస్యలపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు తెలంగాణ ఉత్సవాల జరగనున్నాయని మొదటి రోజైన జూన్ 1న హైదరాబాద్‌లో గన్‌పార్కు అమరవీరుల స్థూపం నుండి ట్యాంక్ బండ్ వద్ద గల అమర జ్యోతి వరకు సాయంత్రం 7 గంటలకు క్యాండిల్ ర్యాలీ నిర్వయించి పుష్పాంజలి ఘటిస్తామన్నారు. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావమై దశాబ్ది గడుస్తున్నందున దశాబ్ది ముగింపు వేడుకలు హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన జరుగుతాయన్నారు. అదే రోజు పలు దవాఖానలు, అనాథ శరణాలయాల్లో పార్టీ ఆధ్వర్యంలో పండ్లు, స్వీట్ల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. జూన్ 3న అన్ని జిల్లాల్లోని పార్టీ కార్యాలయాల్లో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ముగింపు వేడుకలు జరుగుతాయని, ఈ సందర్భంగా జెండావిష్కరణ కార్యక్రమాలు ఉంటాయన్నారు. బిఆర్ఎస్ శ్రేణులు అధికంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు తాళ్ల సురేష్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రాంప్రసాద్, పార్టీ పట్టణ అధ్యక్షులు ఊడుగుల నర్సింహులు, మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు చెంచారపు పల్లవి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు కందుకూరి ప్రభాకర్, సందీప్, పానుగంటి ప్రవీణ్ పాల్గొన్నారు.



## సౌత్ ఆఫ్రికాలో మండల యువకుడి మృతి..



ప్రజాపక్షం/శివ్వంపేట : మెదక్ జిల్లా శివంపేట మండలంనికి చెందిన యువకుడు సౌత్ ఆఫ్రికాలో మరణించాడు శివ్వంపేట్ మండలం కొత్తన్ పల్లికి చెందిన నర్సాపూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గరిటపాటి రాంప్రసాద్ చిన్న కుమారుడు కీర్తి తేజ 42 సౌత్ ఆఫ్రికా లోనే రువాండాలో గుండెపోటుతో మృతి చెందాడు కీర్తి తేజ మరణ వార్త తెలుసుకున్న కుటుంబ సభ్యులు గ్రామస్తులు శోకసముద్రంలో మునిగిపోయారు కీర్తి తేజ అంత్యక్రియలు నేడు బోయిన్ పల్లిలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు చెప్పారు..

## రైతులకు విత్తనాలు, ఎరువుల కొరత రాకుండా చూడాలి



ప్రజాపక్షం/పాలకుర్తి : రైతులకు విత్తనాలు, ఎరువు కొరత రాకుండా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మన గ్రోమోర్ సెంటర్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల దుకాణంలో జరుగుతున్న వివిధ పంటల విత్తనాల క్రయవిక్రయాలను పరిశీలించి రైతులకు అన్ని రకాల పంట విత్తనాలు అందుబాటులో ఉంచాలని, సకాలంలో విత్తనాలను పంపిణీ చేయాలన్నారు. రెవెన్యూ, పోలీస్ అధికారులు విత్తన విక్రయ కేంద్రాలను ఎల్లవేళలా సందర్శించి తనిఖీలు చేయాలన్నారు.అధిక ధరలకు విత్తనాలను విక్రయించరాదని, నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఆయన వెంట ఏడీఏ పరుశురాం నాయక్, ఎమ్మార్వో వెంకటేశం, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, ఏఈవో ఎం.వెంకటేష్, రైతులు పాల్గొన్నారు.

## పదవి విరమణ చేసిన ఎస్ఐని సన్మానించిన సిపి అనురాధ



ప్రజాపక్షం/సిద్దిపేటప్రతినిధి : పోలీసు శాఖలో సుదీర్ఘంగా 40 ఏళ్లపాటు సర్వీసు పూర్తి చేసుకొని కానిస్టేబుల్ నుండి ఎస్ఐగా పదోన్నతి పొంది ఉద్యోగ నిర్వహణలో అందరి మన్ననలు పొందిన ఎస్ఐ లక్ష్మణ్‌ను జిల్లా పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ ప్రత్యేకంగా అభినందించారు. ఈసందర్భంగా ఎస్ఐ క్యాతం లక్ష్మణ్‌కు ఘనంగా సన్మానించి, సన్మాన పత్రాన్ని అందచేశారు. ఈసందర్భంగా సిపి అనురాధ మాట్లాడుతూ ఉద్యోగులకు పదవి విరమణ ఎప్పుడైన ఉంటుందన్నారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి ప్రజల్లో గుర్తింపు తెచ్చుకున్న అధికారులను ప్రజలు ఎప్పటికి మరిచిపోరన్నారు. పదవి విరమణ పొందిన ఉద్యోగులకు ఏలాంటి సమస్యలు వచ్చిన తమను సంప్రదిస్తే వీలైనంత త్వరగా పరిష్కరిస్తామన్నారు. పోలీస్ రిటైర్‌మెంట్ కేవలం వృత్తికే కాని వ్యక్తిత్వానికి కాదన్నారు. పదవివిరమణ చేసిన పోలీసు అధికారులు కుటుంబంతో భావి జీవితం సంతోషంగా గడుపాలని ఆకాంక్షించారు.

## పొగాకు వలన కలిగే నష్టాలపై అవగాహన



ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి : పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ములుగులో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో పొగాకు వ్యతిరేక దినోత్సవ ర్యాలీని శుక్రవారం నిర్వహించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ 1987 నుండి ప్రపంచ దేశాలన్నింటిలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మే 31న నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా ఆసుపత్రి నుండి ర్యాలీని డాక్టర్ అప్పయ్య జెండా ఊపి ప్రారంభించారు. ప్రతి సంవత్సరం ఆరోగ్య సంస్థ ద్వారా ప్రజల్లో అవగాహన కొరకు పంపించడం జరుగుతుందని, ఈ అవగాహన ర్యాలీలో వైద్యారోగ్య సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి 8 మంది యువకులలో ఒకరు పొగాకు ఉత్పత్తులకు అలవాటు పడుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ భారతదేశంలో మూడు లక్షలకు పైచిలుకు మరణాలు కేవలం ఒక పొగాకు ఉత్పత్తులు వాడడం వలన మరణాలు సంభవిస్తున్నాయని డబ్ల్యూహెచ్ఓ అంచనా వేసిందని, ధూమపానం చేయడం వలన పొగ తాగే వారికి కాకుండా చుట్టు ప్రక్కల పరిసరాలు వారికి కూడా ఆరోగ్యానికి హాని చేయునని తెలిపారు. పొగాకులో ఉండే నికోటిన్ పదార్థం మెదడుపై పనిచేసి మత్తు బానిసలుగా గురవుతున్నారని తెలిపారు. పొగలేని ధూమపానం ఉదాహరణకు అంబరు, ఖైని, గుట్కా లాంటి వాటిని ఇరవై ఒక్క శాతం మంది వాడుతున్నారని, ఇందులో 41 శాతం మగవారు, 14 శాతం ఆడవారు పొగాకు ఉత్పత్తులు వినియోగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పవన్‌కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ రవీందర్, డాక్టర్ సిహెచ్ శ్రీకాంత్, రాయినిగూడెం వైద్యాధికారి డాక్టర్ ప్రసాద్, డెమో తిరుపతయ్య, జిల్లా ఎన్‌సిడి కోఆర్డినేటర్స్ వంగేటి వెంకటేశ్వర్లు, భూపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక క్వారీ ని నిలిపివేయాలి

ప్రజాపక్షం/ఏటూరునాగారం : ఏటూరునాగారం మండల కేంద్రానికి సమీపనగల గోదావరి కరకట్టకు ప్రమాదం ఉందని, ప్రజలకు ముంపు వాటిల్లే ప్రమాదం ఉన్న ఇసుక క్వారీని వెంటనే నిలిపివేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు డిమాండ్ చేశారు. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని మానసపల్లిలో ఉన్న ఇసుక క్వారీలను కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇసుక క్వారీ కింద ఉన్న పట్టా భూములలో ఇసుకను తీసి రైతులకు అప్పగించాల్సి ఉందని, కానీ ఇసుక క్వారీ కాంట్రాక్టర్‌లు తాడిచెట్టు లోతు తీసి ఇసుక తీయడం వల్ల భూమి రాకుండా నీరు వస్తుందన్నారు. దీనివల్ల రాబోయే రోజుల్లో వర్షాకాలంలో తీవ్ర ప్రమాదం ఉందన్నారు. కరకట్ట కొట్టుకపోయి ప్రజలు నీటిలో మునిగే అవకాశం ఉంది. కేవలం మూడు ఫీట్ల లోతు ఇసుక తోడాలని, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, భూమి వచ్చేలాగా చదును చేసి ఇవ్వాలని నిబంధనలుఉన్నాయి. కానీ



అందులో ఒకటి కూడా ఇక్కడ లేకపోవడం ఇసుక మాఫీకు అద్దం పడుతుందన్నారు. మైనింగ్, టీఎస్ఎండీసీ అధికారులు వత్తాసు పాడి క్వారీని నడిపిస్తున్నారని ఆరోపించారు. భవిష్యత్ తరాలకు కావాల్సిన కరకట్ట సైతం కొట్టుకపోయే విధంగా ప్రమాదకరమైన గోతులను గోదావరిలో వెలిశాయన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే ఇసుక క్వారీని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆయూబ్, ఖలీల్, వావిలాల ఎల్లయ్య, మదుగూరి ప్రసాద్, అశోక్, శ్రీను, ముక్కెర లాలయ్య, చెన్న రాంబాబు, రాంలాల్, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న పోలీస్ కానిస్టేబుల్



ప్రజాపక్షం/ఏటూరునాగారం : మంగపేట మండలం చేరుపల్లి గ్రామం కు చెందిన రమాదేవి అనే డెలివరీ పేషంట్ కు అత్యవసరం గా ఏటూరునాగారం సామాజిక హాస్పిటల్ లో ఓ పాజిటివ్ రక్తం అవసరం ఉంది అనిన విషయం బ్లడ్ డోనర్స్ ద్వారా తెలుసుకున్న ఏటూరునాగారం ఏఎస్ పి రైటర్ మహమ్మద్ నేహా బేగం వెంటనే స్పందించి హాస్పిటల్ వచ్చి రక్తదానం చేసి ప్రాణదాత అయ్యారు. మహమ్మద్ నేహా బేగం ని పేషంట్ కుటుంబ సభ్యులు ధన్యవాదములు తెలియచేసారు. అనంతరం మహమ్మద్ నేహా బేగం ని ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ సభ్యులు శాలువాతో సత్కరించి ధన్యవాదములు తెలియచేసారు. అత్యవసరం లో స్పందించిన మహమ్మద్ నేహా బేగం ని ఏటూరునాగారం ఏఎస్పి గితే మహేష్ బాబాసాహెబ్ అభినందించినరు ఈ కార్యక్రమం లో బ్లడ్ డోనర్స్ సయ్యద్ వహీద్, జనగాం చెన్నేశ్వర్ రావు, మహమ్మద్ రహీం, హాస్పిటల్ సిబంది పాల్గొన్నారు.

## బడిబాటలో ప్రతి ఒక్కరికి ఒక్కో భాధ్యత

ప్రజాపక్షం/బచ్చన్నపేట : బడిబాట కార్యక్రమం ప్రతి ఒక్కరికి ఒక్కో భాధ్యతని ఎంపీడీవో రఘురామకృష్ణ, తహశీల్దార్ విశాలాక్షి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన బడిబాట అవగాహన సదస్సులో వారు పాల్గొని మాట్లాడుతూ బడిబాటలో భాగంగా పాఠశాలకు వెళ్లే పిల్లలను గుర్తించి వారిని పాఠశాలలో చేర్చేలా, ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.జూన్ 12 నుండి పాఠశాలలు తిరిగి ప్రారంభమౌతున్నాయని కావున ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేలా డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేపట్టి అడ్మిషన్లు పొందేలా చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి, డివిఎల్ఎన్ మూర్తి, డాక్టర్ సిద్దార్దరెడ్డి, ఎపిఎం నాగేశ్వరరావు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై ఆరోపణలు అవాస్తవం

ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి : నిజాయితీకి నిలువుటద్దమైన ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై అవాస్తవమని జనగామ జిల్లా కాంగ్రెస్ ఆర్టీ ఓబిసి సెల్ చైర్మన్ లోక్కుంట్ల ప్రవీన్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రజాక్షేత్రంలో పప్పులు ఉడకని బిఆర్ఎస్, బిజెపిలు ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై ఉత్త ప్రకటనలు చేస్తున్నారని మండిపడ్డారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కెప్టెన్‌గా తన ప్రాణాన్ని ఫణంగా పెట్టి దేశ రక్షణ కోసం పనిచేశాడన్నారు. కేటీఆర్ ఏనాడు తెలంగాణ ఉద్యమంలో లేడని, ఇక్కడ తెలంగాణ ఉద్యమం జరుగుతుంటే అమెరికాలో ఉన్న ఆయన అధికారం కోల్పోయిన అక్కస్సుతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడన్నారు. బాధ్యతగల స్థానంలో ఉన్న ప్రతిపక్షాలు తమ బాధ్యతను విస్మరించి మాట్లాడుతున్నాయని, బిఆర్ఎస్ హయాంలో సివిల్ సప్లయ్‌పై 58వేల కోట్ల రూపాయల అప్పు చేశారన్నారు. తమ ప్రభుత్వం తడిసిన ధాన్యం కొంటామని ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రకటన చేశారని, అయినా బిఆర్ఎస్ రాద్ధాంతం చేస్తుందని మండిపడ్డారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి 30 ఏండ్ల రాజకీయ జీవితంలో ఏనాడు అవినీతికి పాల్పడలేదన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలల పెండింగ్ పనులను పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ప్రజాపక్షం/టేక్మాల్ : అమ్మ ఆదర్శ పాఠశాల పనుల తనిఖీల్లో భాగంగా శుక్రవారం ్రవారం మండలంలోని సాలోజిపల్లి ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించారు. పాఠశాలలో జరుగుతున్న సంప్ నిర్మాణం మరియు ఎలక్ట్రిసిటీ పనులను పరిశీలించి తగు సూచనలు చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాలలకు రెండో విడత అడ్వాన్సుగాను మరొక 25 నిధులు విడుదల చేయడం జరిగిందని, ఇప్పటి వరకు మొత్తం 50 నిధులు విడుదల చేశామని వీటిని వినియోగించుకుని అన్ని పాఠశాలల్లో పూర్తిస్థాయిలో పనులను జూన్ 5వ తారీఖు లోగా పూర్తి చేయాలని, డిఈలను, ఏఈ లను ఆదేశించారు. త్వరలో ప్రారంభమయ్యే బడిబాట కార్యక్రమంలో గ్రామంలోని బడి మానివేసిన పిల్లలందరినీ ప్రభుత్వ బడులలో నమోదు చేయించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా అధికారి ప్రొఫెసర్ రాధా కిషన్, సెక్టోరియల్ ఆఫీసర్ సుదర్శన్ మూర్తి, మండల విద్యాధికారి నీలకంఠం, బుచ్చయ్య నాయక్, డిఈ పంచాయతీరాజ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రణాళికలతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలి



**ప్రజాపక్షం/గీసుకొండ :** గ్రామాలభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకొనుటకు ముందస్తుగా గ్రామాభివృద్ధి ప్రణాళికలను తయారుచేసుకోవాలని మినిస్ట్రీస్ ఆఫ్ పంచాయతీరాజ్ విభాగంలోని రాష్ట్రీయ గ్రామ్ స్వరాజ్ యోజన కన్సల్టెంట్ రుచి యాదవ్ అన్నారు. జాతీయ స్థాయిలో పలు అవార్డులు పొందిన గీసుకొండ మండలంలోని గంగదేవిపల్లి, మరియపురం గ్రామాలను శుక్రవారం టీం సభ్యులు పరిశీలించారు. ఆయా గ్రామాలు అభివృద్ధి చెందిన తీరు తెన్నుల గురించి స్థానిక ప్రజలను, మండలాధికారులను అడిగి తెలుసుకున్నారు. గంగదేవిపల్లి గ్రామం జాతీయ స్థాయిలో ఉత్తమ గ్రామంగా గుర్తింపు పొందటానికి 20 ఏళ్ల గ్రామస్థులు కృషి ఉందని మాజీ సర్పంచ్ కూసం రాజమౌళి తెలిపారు. అనంతరం మరియపురం గ్రామంలోని నర్సరీ, పల్లె ప్రకృతి వనం, బోర్ రీఛార్జ్ ఫిట్, గ్రామపంచాయతీలో పలు రికార్డులు పరిశీలించి పంచాయతీ కార్యదర్శి స్వప్నను అభినందించారు. మరియపురం గ్రామం మాదిరి అన్ని గ్రామాలు గ్రామాభివృద్ధికి సంబంధించిన ప్రొఫైల్‌ను రూపొందించుకోవాలన్నారు. మరియపురం గ్రామ ప్రొఫైల్ మోడల్‌గా ఉందని ప్రతీ గ్రామపంచాయతీ ఫేస్‌బుక్, వాట్సప్, ఎక్స్ వంటి మాద్యమాల్లో ఆయా గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల గురించి షేక్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈటీసీ ప్రిన్సిపాల్ విజయనాయక్, డీఎల్‌పీఓ వేదవతి, ఎంపీడీఓ వెంకన్న, కృష్ణవేణి, తహసీల్దారు ఎండీ రియాజుద్దీన్, డీటీఎం కూసం రాజమౌళి, కర్ణాకర్, ఎంపీఓ ఆడెపు ప్రభాకర్, ఎన్ఐఆర్‌డీ యంగ్ మ్యాన్ శేఖర్, హసన్‌పర్తిలోని ఈటీసీ ఫ్యాకల్టీ రవి ప్రకాష్, యాదగిరి, మహేశ్వరి, పంచాయతీ కార్యదర్శులు వేణుప్రసాద్, తపస్విని, స్వప్న, ప్రశాంత్, ఈపంచాయతీ ఆపరేట్లు వేల్పుల సురేష్, శైలజ, ఆశా, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రతిభ చూపిన విద్యార్థులకు సన్మానం



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** వెంకటాపూర్ మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాతలు లక్ష్మీదేవిపేట వాస్తవ్యులు కడవెండి రాజమ్మ జ్ఞాపకార్థం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివి మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులు బి అక్షిత, కె శివకుమార్‌లను నగదు పారితోషికంతో సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధిక వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండల స్థాయిలో వంద శబూతం ఫలితాలు రావడంతో అహర్నిశలు కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబురావు, అంబేద్కర్, మహేష్, పాఠశాల మాజీ ఎస్ఎంసి చైర్మన్ రమేష్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రామరాజు హనుమాన్ ఆలయాన్ని సందర్శించిన బలగం వేణు



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** ప్రముఖ సినీ దర్శకుడు. బలగం సినిమాతో వెలుగులోకి వచ్చిన వేణు హనుమాల దీక్షతో శుక్రవారం సిద్దిపేట రావిచెట్టు రామరాజు హనుమాన్ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో వేలాది ఏళ్లుగా ఉన్న రావిచెట్టు చరిత్ర గూర్చి ఆలయ అర్చకులు వైద్య కృష్ణమాచార్యులు వివరించారు. శ్రీరామనవమి పర్వదినం నుండి ఆలయంలో సుందరకాండ యాగంతో పాటు, వందలాది హనుమాన్ భక్తులకు అన్నదానం (బిక్ష) కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి పునర్వసు నక్షత్రంలో సుముహూర్థంలో ఆలయంలో సీతారామచంద్రస్వామి కల్యాణం నిర్వహించి. అన్నదానం చేయనున్నట్లు తెలిపారు. ఇటివల ఆలయం ప్రక్కనే ఏర్పాటు చేసిన గోశాలను సైతం బలగం వేణు సందర్శించారు. గోవులకు ఆహారాన్ని అందించారు. అనంతరం బలగం వేణుకు వైద్య కృష్ణమాచార్యులు ఆశీర్వచనం అందచేసి, సన్మానించారు. ఈకార్యక్రమంలో జార్జిరెడ్డి దర్శకుడు జీవన్‌రెడ్డి, సంతోష్, హనుమాన్ భక్తబృందం తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ జీవితంలో పదవీ విరమణ సహజం

### జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్




**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి :** పదవి విరమణ పొందుతున్న ఎస్.ఐ రమణకు ఘనంగా వీడ్కోలు జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ పలికారు. ఈ సందర్బంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో జిల్లా ఎస్పైఈ్ప మాట్లాడుతూ 1986 లో పోలీసు శాఖలో పోలీసు కానిస్టేబుల్ గా నియామకమైగడిచిన 39 సంవత్సరాలుగా ఉమ్మడి మెదక్ జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్ లలో జనరల డ్యూటీలు స్టేషన్ రైటర్, గా విధులు నిర్వహించి అధికారుల మన్ననలు పొందారని, సర్వీస్ మొత్తంలో ఎ చిన్న రిమార్క్ లేకుండా వారు అందించిన ఉత్తమ సేవలకు అంచలంచాలుగా పదోన్నతులు పొందుతూ సబ్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందారన్నారు. వీరు పోలీసు శాఖకు అందించిన సేవలు మరువలేనివని ఇవి.రమణ సేవలను కొనియాడారు. రిటైర్మెంట్ అనంతరం పోలీసు శాఖ నుండి రావలసిన అన్ని రకాల రిటైర్మెంట్ బెన్ఫిట్స్ సకాలంలో అందేవిధంగా చూస్తామన్నారు. రిటైర్మెంట్ అనంతరం కూడా ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని, మిగిలిన శేష జీవితం అతని కుటుంబంతో సంతోషంగా గడపాలని, కోరుకుంటునన్నారు. పోలీస్ శాఖ తరపున మీకు మీ కుటుంబాలకు ఎల్ల వేళ్లలా సహాయ సహకారం అందింస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషణ్ అదికారి ఇ కళ్యాణ్ సూపరింటెండెంట్స్ అశోక్, వెంకటేశం ఎస్‌బి ఇన్స్పెక్టర్ మల్లేష్, ఆర్ ఐ రాజ శేఖర్ రెడ్డి హన్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్టు




వరంగల్ సిపి ఎకె ఝా, కలెక్టర్ ప్రావీణ్య

**ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి :** నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్టు నమోదు చేస్తామని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య హెచ్చరించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ ప్రావీణ్య పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాతో కలిసి విత్తన డీలర్లతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విత్తన డీలర్లు రాబోయే వానాకాలం సీజన్‌కు సంబంధించి రైతాంగానికి నాణ్యతతో కూడిన విత్తనాలు అమ్మాలని సూచించారు. రైతులు నష్ట పోకుండా నకిలి విత్తనాల భారిన పడకుండా డీలర్లు సహకరించాలన్నారు. అమ్మకాలకు సంబంధించిన బిల్లులు ఇవ్వాలని, ఎమ్మార్పీ రేటు కంటే ఎక్కువ అమ్మకూడదని, లేబుల్ లేకుండా అమ్మకూడదని సూచించారు.అనుమతి లేని విత్తనాలు మార్కెట్‌లోకి రాకుండా నివారించేందుకు వ్యవసాయ, పోలీస్,రెవెన్యూ శాఖల అధికారులతో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ డీలర్లు అందరూ వ్యవసాయ, పోలీస్ శాఖలకు సహకరించాలని, రైతులకు మేలు చేయాలని అన్నారు. ముఖ్యంగా చట్టం గురించి అందరూ తెలుసుకోవాలని, విత్తనాలు అక్రమంగా నిల్వ చేసిన , రవాణా చేసిన, లూజుగా అమ్మిన జరిమానాతో పాటు శిక్షకు కూడా గురి కావాల్సి వస్తుందన్నారు.జిల్లాలో ఇప్పటికే ఇద్దరిపై కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా వ్యవసాయ అధికారి ఉషా దయాల్, డిసిపిలు అబ్దుల్ బారీ, రవిందర్, ఏసిపిలు తిరుపతి, కిరణ్ కుమార్, ఏడిఏ సురేష్ కుమార్, వ్యవసాయ అధికారులు, విత్తన డీలర్ల అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు

## ఎరువుల షాపులలో ఆకస్మిక తనిఖీలు

### నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు



**ప్రజాపక్షం/నెక్కొండ :** ఈ దేశంలో మెజారిటీ ప్రజలకు ఆహారాన్ని అందిస్తున్న రైతన్నను యావత్ దేశ ప్రజలు గౌరవించాలని, ఆటోల వెనకాల జై జవాన్ అనే రాయడం కాదు ఆచరణలో కూడా మనం చూపించాలని శుక్రవారం నెక్కొండ మండల కేంద్రంలోని అన్ని ఎరువుల దుకాణాలను శుక్రవారం వ్యవసాయ అధికారులతో కలిసి నెక్కొండ సిఐ చంద్రమోహన్, ఎస్ఐ మహేందర్‌లు బృందం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎరువుల దుకాణాల్లో కాకుండా గ్రామాల్లో ఎవరైనా నకిలీ విత్తనాలు రైతన్నలకు అమ్మి ఇబ్బంది పెట్టి, నష్టపెడితే ఎవరిని వదలమని వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, గ్రామాల్లో రైతులు సైతం తక్కువ ధరకు విత్తనాలు వస్తున్నాయని దురాశకు వెళ్ళకుండా ఉండాలని సరైన విత్తనాలతో పంటలు వేసి మంచి దిగుబడులు సాధించుకోవాలని అన్నారు. మా వంతు సహకారం కూడా మీరు తీసుకోవాలని, పోలీసులు రెవెన్యూ వ్యవసాయశాఖ అధికారులు ఎప్పుడు సిద్దంగా ఉంటారని మా సేవలను మీరు వినియోగించుకోవాలని రైతుకు నష్టం చేసిన ఎలాంటి వ్యక్తిని అయినా వదిలే ప్రసక్తి లేదని వారన్నారు. ఈ తనిఖీలలో ప్రతి షాపులో స్టాక్ రిజిస్టర్ బిల్లులను పరిశీలించి ఇప్పటి వరకు ఈ సంవత్సరం విత్తనాలు కొన్న రైతుకు ఫోన్ చేసి కరెక్టా కాదా తెలుసుకోవడం జరిగింది. ఈ తనిఖీలలో ఎస్ఐ మహేందర్, పోలీస్ సిబ్బంది రాకేష్, వ్యవసాయశాఖ ఏఈఓలు నాగరాజు, రంజిత్ పాల్గొన్నారు.

## భూతగాదాల వల్ల వ్యక్తి ఆత్మహత్య



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని రజాక్ పల్లి గ్రామంలో శుక్రవారం రోజు తెల్లవారుజామున ఏడు గంటల సమయంలో చింతాకుల స్వామి అనే వ్యక్తి కురివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన రజకుపల్లి గ్రామంలో వెలుగు చూసింది. వివరాల్లోకెళ్తే రజాక్ పల్లి గ్రామంలో చింతాకుల గుట్టయ్య స్వామి అన్న దమ్ములు వీరిమధ్య భూపంపకాల్లో వ్యత్యాసం ఏర్పడడంతో పలు సార్లు గ్రామస్తుల సమక్షంలో మాట్లాడుకున్న పరిష్కారం కాకపోవడంతో పోలీస్ స్టేషన్ ఆశ్రయించారు. పోలీస్ స్టేషన్ లో కూడా ఇరువురు సమానంగా పంచుకోవాలని తెలపడంతో గ్రామ ప్రజల సహకారంతో నిన్నటి రోజు భూమి దగ్గర హద్దులు పెట్టుకోవడం జరిగింది. ఈరోజు రిజిస్ట్రేషన్ కు స్లాట్ బుకింగ్ ఉండడంతో ఉదయం తెల్లవారేసరికి స్వామి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్తులు కుల కులస్తులు బంధువులు పోలీస్ స్టేషన్ కు వచ్చి పోలీసులతో వాగ్వాదాన్ని దిగారు న్యాయం జరిగేంత వరకు ఇక్కడ నుండి వెళ్ళేది లేదని బిస్మించుకొని కూర్చోవడంతో అన్న అయినా గుట్టయ్యతోసంప్రదింపులు జరపడం జరిగింది. రాత్రి వరకు కూడా సమస్య పరిష్కారం కాకడంతో కేసు పూర్వపరాలు తర్వాత తెలుపుదామని సీఐ తెలిపారు.

## వైకుంఠధామ పనులు వేగవంతం చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్



**ప్రజాపక్షం/జనగామ టౌన్ :** వైకుంఠదామంలో జరిగే పనులను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మోడ్రన్ వైకుంఠదామాన్ని ఆయన సందర్శించి పరిశీలించి మాట్లాడుతూ పనులు వేగవంతం చేయాలని, స్నానపు గదులు, మరుగుదొడ్లను పకడ్బందీగా నిర్మించాలని సూచించారు. అనంతరం నర్మెట మండలంలోని కేబీజీవీ పాఠశాలలను సందర్శించి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో నిర్వహిస్తున్న అభివృద్ధి పనుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా నర్మెట మండలంలోని శివశంకర్ ఎరువుల దుకాణాన్ని సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విత్తనాలు, ఎరువుల వివరాలు, రైతుల కొనుగోళ్లకు సంబంధించిన రిజిస్టర్‌లను పరిశీలించి తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఆయన వెంట జెడ్పీ సీఈవో అనిల్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఈవో రాము, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సంయుక దాడి 450 ట్రాక్టర్ల మట్టి, ఇసుకను సీజ్



**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం నందనం గ్రామ శివారులోని మట్టినిలువలపై రెవెన్యూ మైనింగ్ పోలీస్ అధికారులు సంయుక్తంగా తనిఖీలు చేసి అక్రమంగా నిలువ చేసిన ఇసుకను సీజ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందనం గ్రామ రెవెన్యూ శివారులోనే అక్రమంగా మట్టితో కూడిన ఇసుక నిల్వ ఉందని నమ్మదగిన సమాచారం మేరకు తాసిల్దార్ కే విక్రమ్ కుమార్, ఎస్పై అనిల్ కుమార్, మైనింగ్ రాయల్ టీ ఇన్స్పెక్టర్, సర్వేయర్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ దారులు సంయుక్తంగా దాడి చేసి సుమారు 450 ట్రాక్టర్ల మట్టి ఇసుకను సీజ్ చేశారు. లింగం రామచంద్ర రెడ్డి తండ్రి శ్రీపతి రెడ్డి, పట్టభూమిలో శ్రీ బుర్ర రాజకుమార్ తండ్రి సారయ్య నందనం ఏలాంటి అనుమతులు లేకుండా శ్రీ లింగం రామచంద్రరెడ్డి తండ్రి శ్రీపతిరెడ్డి, లింగమూరిగూడెం, పట్టా భూమి లో ఎలాంటి అనుమతులు లేకుండా మట్టితో కూడిన ఇసుకను సీజ్ చేసినట్టు తెలిపారు. దాడుల్లో సబ్ ఇన్స్పెక్టర్ రాయల్టీ ఇన్స్పెక్టర్ చంద్రకళ, మైనింగ్ సర్వేయర్, పూర్ణ ఐనవోలు మండల ఏఆర్ఐ మరి పట్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.